క్లుప్తంగా

టీటీడీ అన్నదాన ట్రస్టుకు విరాళం

ఇబ్రహీంపట్నం: పట్టణానికి చెందిన మల్లెల శ్రీనివాస్ చౌదరి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానం ట్రస్ట్‌కు రూ.10,11,111 విరాళం అందజేశారు. అన్నదానం గొప్పదని, అలాంటి దానిలో తాను భాగస్వామిని కావడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. తన తండ్రి మల్లెల పద్మనాభరావు పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని చెప్పారు.

రైతు సేవా కేంద్రాల పరిశీలన

చాట్రాయి: మండలంలోని ప్రతి రైతూ విశిష్ట సంఖ్యను పొందాలని వ్యవసాయాధికారి బి.శివశంకర్ అన్నారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సంఖ్య నమోదైన రైతులకు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు పంట నష్టం వాటిల్లితే ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లిస్తుందని, రాయితీలు పొందవచ్చునని వివరించారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ముసునూరు: మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 670 మంది పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముసునూరు, చెక్కపల్లి, గోపవరం హైస్కూల్స్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, వీటిలో 9 హైస్కూల్స్‌కు చెందిన రెగ్యులర్ విద్యార్థులు 670 మంది పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. ముసునూరు పరీక్షా కేంద్రంలో ముసునూరు హైస్కూలు, గురుకుల బాలికలు మొత్తం 220 మంది, చెక్కపల్లి పరీక్షా కేంద్రంలో చెక్కపల్లి, రమణక్కపేట, గుడిపాడు, చాట్రాయి మండలం మర్లపాలెం రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 300 మంది, గోపవరం పరీక్షా కేంద్రంలో గోపవరం, వేల్పుచర్ల, కాట్రేనిపాడు రెగ్యులర్ విద్యార్థులు 150 మంది, మొత్తం 670 మంది పరీక్షలు రాయనున్నారని చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు, టాయిలెట్లు, ప్రథమ చికిత్స వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా సమయం కన్నా కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.



గోపవరం పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

పరీక్ష సామగ్రి పంపిణీ

గానుగపాడు(తిరువూరురూరల్): గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. 36 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత వెంకట నర్సిరెడ్డి వీటిని అందజేశారని ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

గంపలగూడెంలో ఉపాధ్యాయుల నిరసన

తిరువూరు: విద్యా సంవత్సరం చివరిలో ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు అర్థంతరంగా రద్దు చేయడంపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గంపలగూడెంలో డెమొక్రటిక్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. డీపీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎన్. నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అన్ని ఉపాధ్యాయ యూనియన్ల సమక్షంలో చేసిన పని సర్దుబాటును ఏ కారణం లేకుండా ఇప్పుడు రద్దు చేయడం వల్ల విద్యార్థులకు తీరని నష్టం కలుగుతుందన్నారు. యూనియన్లతో చర్చించకుండా వేసిన డెప్యుటేషన్లను రద్దు చేయాలని, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల విధులకు అవసరమైన ఉపాధ్యాయులను పంపడానికి సమన్వయ సమావేశం నిర్వహించిన ఎంఈఓ పదో తరగతి పరీక్షల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు. మే నెలలో బదిలీలు జరగనుండగా ఇంతవరకు ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లలో వివరాలు అప్‌డేట్ చేయలేదని, వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏవీ నరసింహారావు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన అవసరం



నూజివీడు ఏరియా ఆస్పత్రి వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నూజివీడు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రసింగ్

నూజివీడు: సమాజంలోని ప్రతి ఒక్కరూ కిడ్నీ వ్యాధుల గురించి అవగాహనతో ఉండాలని నూజివీడు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యుడు, డయాలసిస్ సెంటర్ సిబ్బంది గురువారం పట్టణంలో కిడ్నీ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ అధిక రక్తపోటు, డయాబెటిస్ బాధితులు, ఊబకాయులు, పొగ తాగేవారు, మద్యం సేవించే వారు, 40 ఏళ్ల వయస్సు పైబడిన వారు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రక్తపోటు, డయాబెటిస్ రోగులు ఆరోగ్య నియమాలు పాటిస్తూ మద్యానికి, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అపోలో డయాలసిస్ ఆపరేషనల్ మేనేజర్ వి.మధుకిరణ్, వైద్యులు పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం



నూజివీడు: సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నవోదయం-2 పేరుతో సారా వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార రథాలను ఏర్పాటు చేసిందని నూజివీడు ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య తెలిపారు. నూజివీడులోని ఎక్సైజ్ స్టేషన్ వద్ద ప్రచార రథాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రచార రథాల వెంట ఉండే కళా జాతా బృందాలు గ్రామాల్లో విస్తృతంగా తిరిగి సారా వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, పట్టుబడితే తీసుకునే కఠిన చర్యలు తదితర వాటి గురించి ప్రచారం చేస్తారన్నారు. రెండు నెలల పాటు గ్రామాల్లో ప్రచార రథం ద్వారా ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. ఎక్సైజ్ ఎస్‌ఐలు ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై మామిడి కవర్లు



నూజివీడు: మండలంలోని మామిడి తోటలు కొన్ని పిందె దశలో, మరికొన్ని కాయ దశలో ఉన్నాయని, తోటల్లో తేనె మంచు పురుగు, తామర పురుగుల ఉనికి ఉందని ఉద్యాన శాఖాధికారి ఆర్.హేమ అన్నారు. అన్నవరంలోని మామిడి తోటలను గురువారం ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మామిడి కాయలను పురుగు, తెగుళ్ల నుంచి కాపాడేందుకు మామిడి కవర్లు కట్టడం ఉత్తమమన్నారు. మామిడి కవర్లను 50 శాతం రాయితీపై అందజేస్తున్నామని చెప్పారు. ఎకరం విస్తీర్ణానికి 4 వేల కవర్లు అవసరమని, దీనికి రూ.8 వేలు ఖర్చు అవుతుందన్నారు. రైతులకు రూ.4 వేలకే అందజేస్తామని చెప్పారు. కవర్లు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

నూజివీడు: బలివేలో నిర్వహించిన రామలింగేశ్వరస్వామి ఉత్సవాల్లో తమ్మిలేరులో మునిగి మృతిచెందిన ముగ్గురు యువకుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులు గురువారం సబ్ కలెక్టర్ బచ్చు స్మరణ్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. రామారావు మాట్లాడుతూ ముగ్గురు యువకులు మృతి చెందినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. సీపీఐ నాయకులు నిమ్మగడ్డ నరసింహ, కొక్కెరపాటి ఆనంద్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే

ఆగిరిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా సేవలందిస్తున్న ప్రసాద్‌ను వైద్యాధికారులు జాస్తి జగన్‌మోహన్ రావు, టీనా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'వర్రా'ను కలిసిన తిరుపతిరావు

జగ్గయ్యపేట అర్బన్: వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు కలిశారు. ఈ సందర్భంగా గురువారం జగ్గయ్యపేటలోని సబ్ జైలులో కలిసి పరామర్శించారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, నంబూరి రవి, బద్దూనాయక్, శ్రీనివాసగౌడ్, నాగబాబు, గంగోలు వినోద్, గోగుల వెంకయ్య ఉన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీలో నియామకం

తిరువూరు: వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీలో తిరువూరు నియోజకవర్గం నుంచి పలువురు నాయకులకు పదవులు లభించాయి. తిరువూరు జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కంచర్ల ముత్యప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మందపాటి ఉమామహేశ్వరరెడ్డి, పల్లెపాము లక్ష్మయ్య, పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు), తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి, చావా వెంకటేశ్వరరావు, చెరుకు నరసారెడ్డి, కార్యదర్శులుగా మహ్మద్ ఖిజర్ ఆలీ, ఆలపాటి ఉమామహేశ్వరరావు, ముంగా జయరాజు నియమితులయ్యారు.

ట్రాఫిక్‌పై అవగాహన

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గుంటుపల్లి డాన్‌బాస్కో పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కారు, బైక్ నడిపే సమయాల్లో సీటు బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. సమావేశంలో ఒకటో ట్రాఫిక్ సర్కిల్ సీఐ సురేష్, ఎస్‌ఐలు లక్ష్మణరావు, శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Ltd. నూజివీడు బ్రాంచి వారి ... [illegible]

నూజివీడు — Y. విజయకుమార్, అడ్వకేట్ & నోటరీ, సెల్: 89490 73000
తేది:13-03-2025

ప్రకటన

నా క్లయింటు M/s. Shriram Finance Limited, తిరువూరు బ్రాంచి వారి ... [illegible]

తిరువూరు — చింతల వెంకటరెడ్డి, అడ్వకేట్, తిరువూరు, సెల్: 94407 64148
తేది: 13-03-2025

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): తెలుగు కవయిత్రి మొల్ల జయంతి కార్యక్రమం స్థానిక జెడ్పీ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించారు. మొల్ల చిత్రపటానికి హెచ్‌ఎం మంగళగిరి లక్ష్మీ సుహాసిని పూలమాల వేసి నివాళులర్పించారు. మొల్ల రామాయణం గురించి కవితాత్మకంగా వివరించారు.



నేడు నెమలి వేణుగోపాల స్వామి కల్యాణం

- ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- భక్తులకు అన్నదానం

తిరువూరు: నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుకల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగనుంది. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఉదయం ఐదు గంటలకు నిత్య హోమం, బలిహరణ, సాయంత్రం 5.30 గంటలకు స్వామి వారి కల్యాణ మండప ప్రవేశం, 9 గంటలకు శ్రీమాన్ పరాశరం విఖనసాచార్యులు ఆధ్వర్యంలో తిరు కల్యాణోత్సవం నయనానందకరంగా జరుగనుంది. ఈ నెల 15న స్వామివారి రథోత్సవం, 16న చూర్ణోత్సవం, చక్రతీర్థం, పూర్ణాహుతి, అనంతరం సాయంత్రం పల్లకీ ఉత్సవం, తెప్పోత్సవం, ధ్వజ అవరోహణం, 17న పుష్పయాగోత్సవం, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.



నెమలి వేణుగోపాలస్వామి దేవస్థానం (ఇన్‌సెట్) వేణుగోపాలస్వామి వారు

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

నెమలి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తిరువూరు, మధిర, ఖమ్మం బస్‌డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రద్దీ కనుగుణంగా ఈ బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లపై తిరువూరు ఆర్డీఓ మాధురి, ఏసీపీ ప్రసాదరావులు పలుమార్లు సమీక్షలు జరిపి సిబ్బందికి సూచనలిచ్చారు. నిరంతర విద్యుత్ సరఫరా, వాహనాలు నిలపడానికి అవసరమైన పార్కింగ్ సదుపాయం, దూరప్రాంతం నుంచి వచ్చే భక్తులకు ఆలయ సత్రాలతో పాటు ఉన్నత పాఠశాలలో కూడా బస కల్పించనున్నారు. స్వామి వారి కల్యాణం జరిపేందుకు 260 మంది దంపతులు ఇప్పటివరకు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. సంధ్య తెలిపారు. దాతల సహకారంతో 15 వేల మందికి అన్నదానం, మంచినీటి సరఫరా, మజ్జిగ ప్యాకెట్లను కూడా అందించనున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఎడ్లబండ్ల లాగుడు పోటీలు, కబడ్డీ పోటీలు జరుగుతాయి.

వేణుగోపాలునికి ఎదుర్కోలు ఉత్సవం



తిరువూరు: నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాల అనంతరం వేణుగోపాలస్వామిని శేష వాహనంపై ఊరేగించి గాంధీ బొమ్మ సెంటర్‌లో రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎస్. సంధ్య పర్యవేక్షించారు.

వైభవంగా లక్ష్మీనారాయణ కల్యాణం



తిరువూరు: స్థానిక రాజుపేటలోని అష్టలక్ష్మీ ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం లక్ష్మీనారాయణ కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మురుకుంట్ల వెంకట సీతారామ లింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో ఆలయ ధర్మకర్త కాసులనాటి పద్మనాభశాస్త్రి తదితరులు స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

క్లుప్తంగా

టీటీడీ అన్నదాన ట్రస్టుకు విరాళం

ఇబ్రహీంపట్నం: పట్టణానికి చెందిన మల్లెల శ్రీనివాస్ చౌదరి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానం ట్రస్ట్‌కు రూ.10,11,111 విరాళం అందజేశారు. అన్నదానం గొప్పదని, అలాంటి దానిలో తాను భాగస్వామిని కావడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన అన్నారు. తన తండ్రి మల్లెల పద్మనాభరావు పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని చెప్పారు.

'వర్రా'ను కలిసిన తిరుపతిరావు

జగ్గయ్యపేట అర్బన్: వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతి రావు కలిశారు. ఈ సందర్భంగా గురువారం జగ్గయ్యపేటలోని సబ్ జైలులో కలిసి పరామర్శించారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, నంబూరి రవి, బద్దూనాయక్, శ్రీనివాసగౌడ్, నాగబాబు, గంగోలు వినోద్, గోగుల వెంకయ్య ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి స్వామిదాసు



మాట్లాడుతున్న స్వామిదాసు

విస్సన్నపేట: వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు తాను అన్నివేళలా అండగా ఉంటానని ఆ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. విస్సన్నపేట ఆర్య వైశ్య కల్యాణ మండపంలో పార్టీ మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. స్వామిదాసు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేయడమే కాక దేశంలోని అన్ని రాష్ట్రాలూ ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగించారని చెప్పారు. ఎన్నికల్లో జయాపజయాలు సహజమని, కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలోని ఏ కార్యకర్తలకు ఇబ్బంది ఎదురైనా తాను అండగా నిలబడతానన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, విస్సన్నపేట సర్పంచి సాదుపాటి నాగమల్లేశ్వరి, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, రెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, మాజీ సర్పంచి పి. లక్ష్మయ్య, స్థానిక నాయకులు సిరసాని ప్రకాష్, దామోదరరెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లయ్య, తిరుపతిరావు, భూక్యా రాణి, చాట్ల మణి, ముంగా జయరాజు తదితరులు పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్ష ఎంపికపై సమావేశంలో చర్చించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

గానుగపాడు(తిరువూరురూరల్): గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. 36 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత వెంకట నర్సిరెడ్డి వీటిని అందజేశారని ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

గంపలగూడెంలో ఉపాధ్యాయుల నిరసన

తిరువూరు: విద్యా సంవత్సరం చివరిలో ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు అర్ధంతరంగా రద్దు చేయడంపై ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గంపలగూడెంలో డెమొక్రటిక్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. డీపీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎస్. నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా అన్ని ఉపాధ్యాయ యూనియన్ల సమక్షంలో చేసిన పని సర్దుబాటును ఏ కారణం లేకుండా ఇప్పుడు రద్దు చేయడం వల్ల విద్యార్థులకు తీరని నష్టం కలుగుతుందన్నారు. యూనియన్లతో చర్చించకుండా వేసిన డెప్యుటేషన్లను రద్దు చేయాలని, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల విధులకు అవసరమైన ఉపాధ్యాయులను పంపడానికి సమన్వయ సమావేశం నిర్వహించిన ఎంఈఓ పదో తరగతి పరీక్షల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు. మే నెలలో బదిలీలు జరగనుండగా ఇంతవరకు ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లలో వివరాలు అప్‌డేట్ చేయలేదని, వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏవీ నరసింహారావు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లపై ప్రజా చైతన్య యాత్ర



ప్రజా చైతన్యయాత్ర నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

తిరువూరు: తిరువూరు శివారు పీటీ కొత్తూరులో 2017లో ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. నాగేంద్రప్రసాద్ ఈ యాత్రను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీ మేరకు టిడ్కో ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, పట్టణంలో ఎంపిక చేసిన 1,550 మంది లబ్ధిదారులకు వీటిని స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. తొలి రోజు ప్రజా చైతన్యయాత్ర పీటీ కొత్తూరులోని టిడ్కో ఇళ్ల సముదాయం వరకు కొనసాగింది. నాయకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి నిర్మాణం పూర్తి చేయాలని ధర్నా

తిరువూరు: విజయవాడ–జగదల్‌పూర్ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం వద్ద అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. రహదారి పనులు పూర్తి చేయాలని కోరుతూ రామచంద్రాపురంలో సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. రహదారి నిర్మాణం పూర్తి చేయకుండా బాడవ వద్ద టోల్ గేట్ ఏర్పాటు చేసి వాహన చోదకుల నుంచి నిర్బంధంగా ఫీజు వసూలు చేయడం తగదన్నారు. గ్రామ పరిధిలో అధ్వానంగా ఉన్న జాతీయ రహదారిపై అధికారులు కనీసం గోతులు కూడా పూడ్చకపోవడం దారుణమని చెప్పారు. గ్రామంలో రహదారి విస్తరణ కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీలో నియామకం

తిరువూరు: వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీలో తిరువూరు నియోజకవర్గం నుంచి పలువురు నాయకులకు పదవులు లభించాయి. తిరువూరు జెడ్పీటీసీ యరమల రామచంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కంచర్ల ముత్య ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మందపాటి ఉమామహేశ్వరరెడ్డి, పల్లెపాము లక్ష్మయ్య, పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు), తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి, చావా వెంకటేశ్వరరావు, చెరుకు నరసారెడ్డి, కార్యదర్శులుగా మహ్మద్ ఖిజర్ ఆలీ, ఆలపాటి ఉమామహేశ్వరరావు, ముంగా జయరాజు నియమితులయ్యారు.



ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ డీసీపీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గుంటుపల్లి డాన్ బాస్కో పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కారు, బైక్ నడిపే సమయాల్లో సీటు బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. సమావేశంలో ఒకటో ట్రాఫిక్ సర్కిల్ సీఐ సురేష్, ఎస్ఐలు లక్ష్మణరావు, శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): తెలుగు కవయిత్రి మొల్ల జయంతి కార్యక్రమం స్థానిక జెడ్పీ బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించారు. మొల్ల చిత్రపటానికి హెచ్ఎం మంగళగిరి లక్ష్మీ సుహాసిని పూలమాల వేసి నివాళులర్పించారు. మొల్ల రామాయణం గురించి కవితాత్మకంగా వివరించారు.

కలెక్టర్‌ను కలిసిన తిరువూరు కౌన్సిలర్లు

తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయిపై అవిశ్వాసం ప్రకటిస్తూ పలువురు కౌన్సిలర్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశకు గురువారం నోటీసు అందజేశారు. చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా సంతకాలు చేసిన వారిలో మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, పసుపులేటి శేఖర్‌బాబు, పరసా సత్యనారాయణ, ఇనపనూరి చిన్నారి, షేక్ నదియా, పాలం రమాదేవి, దారా పద్మజ ఉన్నారు. తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురికి, నగర పంచాయతీ కమిషనర్ లోవరాజుకు కూడా చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ నోటీసు అందజేశారు.

ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

తిరువూరు: సారా నియంత్రణలో భాగంగా తిరువూరు ఎక్సైజ్ అధికారులు గురువారం పలు గ్రామాల్లో దాడులు నిర్వహించారు. గంపలగూడెం మండలం మేడూరులో సారా తయారీకి సిద్ధం చేసిన 400 లీటర్ల బెల్లపు ఊటను ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. సారా తయారు చేసే యద్దనపూడి గోపాలకృష్ణను, మేడూరులో బెల్లం సరఫరా చేసే అడ్డగిరి వేణుబాబును అదుపులోకి తీసుకుని 67 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు నిందితులను అరెస్టు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

13 మంది నిందితుల అరెస్టు

బెల్టు దుకాణాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై తిరువూరు ఎక్సైజ్ అధికారులు గురువారం కేసులు నమోదు చేశారు. 14 మందిపై కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. 13 బెల్టు దుకాణాలపై దాడులు చేసి 13 మందిని అరెస్టు చేసి 137 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ మద్యం అమ్ముతున్న నలుగురిపై కూడా కేసులు నమోదు చేసి 33 తెలంగాణ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మైలవరం: జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల పీడీ మన్నే స్వామి గురువారం తెలిపారు. నందిగామ కేవీఆర్ కళాశాలలో జరిగిన అంతర్ కళాశాలల పురుషుల బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు బి.గణేష్, జె.వాసు ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి తదితరులు అభినందించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

తిరువూరు: తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. సీడీపీఓ సత్యవతి, సూపర్‌వైజర్లు ఈ కార్యక్రమంపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. పిల్లలకు, గర్భిణులు, తల్లులకు అందించే పౌష్టికాహారంతో పాటు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య నేర్పడంలో మెలకువలను వివరించారు. విస్సన్నపేట, ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు మండలాల్లో శిక్షణ జరిగింది.

ఫ్యాకల్టీ షేరింగ్‌కు ఒప్పందం

తిరువూరు: స్థానిక శ్రీ వాహినీ ఇంజినీరింగ్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య ఫ్యాకల్టీ షేరింగ్‌కు గురువారం పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం విద్యార్థులకు మెరుగైన విజ్ఞానాన్ని అందించేందుకు ఉపకరిస్తుందని ఇరు కళాశాలల ప్రిన్సిపాల్స్ సుశీలరావు, నాగేంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల అధ్యాపకులు అబుబకర్, రఘురాం, దత్తు, కిరణ్‌కుమార్, మోజెస్ పాల్గొన్నారు.

హోలీ సంబరాలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి క్రాంతి హైస్కూల్లో పర్యావరణ హితమైన ముందస్తు హోలీ సంబరాలు గురువారం ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. సెలబ్రేట్ సేఫ్, ఎకో ఫ్రెండ్లీ హోలీ నినాదంతో విద్యార్థులు ఉల్లాసంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు.

నేడు నెమలి వేణుగోపాల స్వామి కల్యాణం

- ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- వేలాదిగా తరలిరానున్న భక్తులు
- భక్తులకు అన్నదానం



నెమలి వేణుగోపాలస్వామి దేవస్థానం (ఇన్‌సెట్) వేణుగోపాలస్వామి వారు

తిరువూరు: నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుకల్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగనుంది. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఉదయం ఐదు గంటలకు నిత్య హోమం, బలిహరణ, సాయంత్రం 5.30 గంటలకు స్వామి వారి కల్యాణ మండప ప్రవేశం, 9 గంటలకు శ్రీమాన్ పరాశరం విఖనసాచార్యులు ఆధ్వర్యంలో తిరు కల్యాణోత్సవం నయనానందకరంగా జరుగనుంది. ఈ నెల 15న స్వామివారి రథోత్సవం, 16న చూర్ణోత్సవం, చక్రతీర్థం, పూర్ణాహుతి, అనంతరం సాయంత్రం పల్లకీ ఉత్సవం, తెప్పోత్సవం, ధ్వజ అవరోహణం, 17న పుష్పయాగోత్సవం, ద్వాదశ ప్రదక్షిణలు, పవళింపు సేవతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు

నెమలి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తిరువూరు, మధిర, ఖమ్మం బస్‌డిపోల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రద్దీ కనుగుణంగా ఈ బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లపై తిరువూరు ఆర్డీఓ మాధురి, ఏసీపీ ప్రసాదరావులు పలుమార్లు సమీక్షలు జరిపి సిబ్బందికి సూచనలిచ్చారు. నిరంతర విద్యుత్ సరఫరా, వాహనాలు నిలపడానికి అవసరమైన పార్కింగ్ సదుపాయం, దూరప్రాంతం నుంచి వచ్చే భక్తులకు ఆలయ సత్రాలతో పాటు ఉన్నత పాఠశాలలో కూడా బస కల్పించనున్నారు. స్వామి వారి కల్యాణం జరిపేందుకు 260 మంది దంపతులు ఇప్పటివరకు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. సంధ్య తెలిపారు. దాతల సహకారంతో 15 వేల మందికి అన్నదానం, మంచినీటి సరఫరా, మజ్జిగ ప్యాకెట్లను కూడా అందించనున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఎడ్లబండ్ల లాగుడు పోటీలు, కబడ్డీ పోటీలు జరుగుతాయి.

వేణుగోపాలునికి ఎదుర్కోలు ఉత్సవం



తిరువూరు: నెమలి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాల అనంతరం వేణుగోపాలస్వామిని శేష వాహనంపై ఊరేగించి గాంధీ బొమ్మ సెంటర్‌లో రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్ ఎస్. సంధ్య పర్యవేక్షించారు.

వైభవంగా లక్ష్మీనారాయణ కల్యాణం



తిరువూరు: స్థానిక రాజుపేటలోని అష్టలక్ష్మీ ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం లక్ష్మీనారాయణ కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మురుకుంట్ల వెంకట సీతారామ లింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో ఆలయ ధర్మకర్త కాసులనాటి పద్మనాభశాస్త్రి తదితరులు స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.